క్లుప్తంగా

పాఠశాల రికార్డుల పరిశీలన

ముదినేపల్లి రూరల్ : మండలంలోని చినపాల పర్రు పాఠశాలను ఎంఈఓ–2 కె.నరేష్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకాన్ని పెంచాలన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను పాఠశాలలకు పంపేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం సక్రమంగా అమలు చేయాలన్నారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

పీహెచ్‌సీకి ఓపీ పుస్తకాల విరాళం

మొవ్వ: కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొవ్వ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఓపీ స్లిప్పుల పుస్తకాలను శనివారం వితరణగా అందజేశారు. సుమారు 2 వేల విలువైన 60 పుస్తకాలను రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కే ఆంజనేయులు, రవి బాబులు వైద్యాధికారులు ఎం. వేదరాజ్, సీహెచ్ రాజేశ్వరిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడసనగల్లు సర్పంచ్ కే అన్నామణి, రోటరీ సభ్యులు కోనేరు మంజునాథ్, పాగోలు రమేష్ బాబు, బీవీఆర్ఎస్ సాయి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి వితరణ

పమిడిముక్కల: మండలంలోని ఐనంపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయానికి రోటరీ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు, కేసీపీ సంయుక్తంగా రూ.25 వేలు విరాళం అందజేశారు. ఆర్థిక సహాయ చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో కేసీపీ జీఎం వి.వి.పున్నారావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నాగ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది పాపయ్య మృతి

గుడివాడ టౌన్: సీనియర్ న్యాయవాది, గుడివాడ బార్ అసోసియేషన్ సభ్యుడు దిట్టకవి సత్యన్నారాయణ (పాపయ్య) (65) శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈయన మృతి పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మలచర్ల శ్రీనివాసులు, వెంకట రమణ, సీనియర్ న్యాయవాదులు కె.హరనాథ్, జి.అప్పాజీ, పాండు రంగారావు, కె.రవి కుమార్, జి.రమేష్ మనోహర్, మహ్మద్ రఫీ, సీహెచ్ కుటుంబరావు, ఇతర న్యాయవాదులు సంతాపం తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

మండవల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శీలం నాగార్జునరావు కార్యకర్తలకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఐక్య వేదిక మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు టి.అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. నాగార్జునరావు, కోశాధికారి కొత్తరపు ప్రసాద్, పారేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఐక్య వేదిక లక్ష్యాలను, కార్యక్రమాలను కార్యకర్తలు సీరియస్‌గా తీసుకుని సమయం కేటాయించి పనిచేయాలన్నారు. జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, ప్రొఫెసర్ ఎస్.విజయ్‌కుమార్, విద్యావేత్త పీఎల్ఎన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి కల్పించండి

గుడివాడ టౌన్: గ్రామ, వార్డు సచివాలయాల్లో హెల్త్ సెక్రటరీలుగా పనిచేస్తున్న తమకు ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు. ఈమేరకు శనివారం ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి గోపీచంద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హెల్త్ సెక్రటరీల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కొడాలి సునీత మాట్లాడుతూ తమకు ప్రొహిబిషన్ కాలం రెండేళ్లు పూర్తయిందని తమను గ్రేడ్–3 నుంచి గ్రేడ్–2 ఉద్యోగులుగా ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. హెల్త్ సెక్రటరీలకు బయోమెట్రిక్‌పై వెసులుబాటు కల్పించాలని, ట్రాన్స్‌ఫర్ సౌకర్యం కల్పించాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి సర్పించామన్నారు. అసోసియేషన్ గుడివాడ డివిజన్ అధ్యక్షురాలు సులక్షణ, సభ్యులు చిన్ని, రజినీ కుమారి, మాధవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తాం

కలెక్టర్ రాజాబాబు



కలెక్టర్ రాజాబాబుకు సమస్యను వివరిస్తున్న పెద్దారాయుడు తోట సర్పంచి, రైతులు

పెద్దారాయుడుతోట (మొవ్వ): రైతులకు ఏవిధమైన నష్టం కలుగ కుండా డ్రెయిన్‌ల పూడిక తీత, గుర్రపు డెక్క తీత పనులు త్వరిత గతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం పెద్దారాయుడుతోట శివారు కోళ్ల పాలెం పరిధిలోని, గూడూరు మండలం రామన్నపేట పరిధిలోని ఉప్పుకోడు మీడియం డ్రెయిన్ కాలువను డ్రెయినేజీ ఈఈ విజయలక్ష్మితో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, పెద్దారాయుడుతోట గ్రామ సర్పంచి తాతా స్వప్న, ఎంపీటీసీ మురారి సత్యనారాయణ, మాజీ సర్పచి బత్తిన శ్రీనివాసరావు, రైతు నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, పేకేటి సీతారామిరెడ్డి పలువురు రైతులు డ్రెయినేజీ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. పూడిక తీత, తూటుకాడతో నిండి పోయిందని, కాలువకు ఇరువైపులా చెట్ల కొమ్మలు వాలిపోయి వ్యర్థాలు నిలిచి పోవటంతో నీటి పారుదల సమస్య తలెత్తుతుందన్నారు. పొలాలు మునిగి పోతున్నాయంటూ కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రెయినేజీ కాలువల్లో పూడికలు, గుర్రపు డెక్క తొలగించి నీరు సజావుగా పారేవిధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు తక్షణమే పనులు పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు కేటాయించిన పనులపై ప్రతి 15 రోజులకు ఓ లక్ష్యాన్ని నిర్దేశిస్తామని, దానిపై మండల, గ్రామ స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఈ సంవత్సరం డ్రెయినేజీ వ్యవస్థకు ప్రాధాన్యమిస్తూ వాన నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా కాలువలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, సచివాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

31న కైకలూరులో జాబ్‌మేళా

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్



జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు : ప్రభుత్వం జాబ్ మేళాలతో యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో కైకలూరు విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 31న నిర్వహించే జాబ్ మేళా పోస్టర్‌ను శనివారం ఆయన అవిష్కరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు మాట్లాడుతూ 15 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యే ఈ జాబ్‌మేళాలో సుమారు 1200 మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీయువకులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ రంగారావు, కలిదిండి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండవల్లి వైస్ ఎంపీపీ అది విష్ణు, స్కిల్ కో–ఆర్డినేటర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీపీవో..

ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తుతిక శ్రీనివాస్ విశ్వనాథ్ ఎమ్మెల్యే డీఎన్నార్‌ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు విషయాలపై చర్చించారు. పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థినికి అభినందన



అడ్డాడ(పామర్రు): పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఐఐఐటీలో సీటు సాధించిన విద్యార్థిని మండలంలోని అడ్డాడ హైస్కూల్‌లో శనివారం అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం డి పద్మ మాట్లాడుతూ 2022–23 ఏడాదిలో పదవ తరగతిలో ఎం చరిష్మా 586 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. చరిష్మాని హెచ్‌ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదినేపల్లి ఎస్‌ఐగా వెంకటకుమార్



ముదినేపల్లి రూరల్ : ముదినేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌ఐగా దేశంశెట్టి వెంకట కుమార్ నియమితులయ్యారు. ఏలూరు డీఐజీ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రస్తుత ఎస్‌ఐ షణ్ముఖసాయి తెలిపారు. వెంకటకుమార్ ఏలూరులో స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐగా పనిచేస్తున్నారు. త్వరలో బాధ్యతలు చేపడతారని ప్రస్తుత ఎస్‌ఐ తెలిపారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షణ్ముఖరావు

కైకలూరు : సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందు వరసలో నిలవాలని కైకలూరు సీనియర్ కోర్టు సివిల్ జడ్జి జి.షణ్ముఖరావు అన్నారు. శనివారం స్థానిక బాలికల కాలేజీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక చట్టాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. జూనియర్ కోర్టు సివిల్ జడ్జి బీ శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికలు విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పలువురు న్యాయవాదులు మాట్లాడారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ.సత్యనారాయణ, న్యాయవాదులు ఎంఎస్ఎస్.రాజు, శంకరశాస్త్రీ, అడ్డగర్ల రాంబాబు, శివప్రసాద్, బాబు, ఏఎస్ఐ మల్లిఖార్జునరావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ మేలు

ఎమ్మెల్యే డీఎన్నార్



కలిదిండి మండలం తాడినాడలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

కైకలూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు మండలం దొడ్డిపట్ల, కలిదిండి మండలం తాడినాడ గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు 11 రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. సచివాలయాల వద్ద మొక్కలు నాటారు. సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో కుల, ఆదాయ పత్రాల కోసం మండల కేంద్రాలకు కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా ఇంటి గుమ్మాల వద్దకే అధికారులు వచ్చి ధ్రువపత్రాలు అందిస్తున్నారన్నారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, సర్పంచ్‌లు చెరుకువాడ బలరామరాజు, తాడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఎంపీటీసీ కరణం వెంకటలక్ష్మి, సేవకుల పద్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు భట్రాజు శివాజీ, తిరుమాని రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, నాగనబోయిన సురేష్, కోనాల జయరాజు, సాగిచిన అబ్బాయిరాజు, అల్లూరి సూర్యనారాయణరాజు, అల్లూరి కృష్ణంరాజు, తహసీల్దార్లు బి.మురళీకృష్ణ, వంశీ, ఎంపీడీవో జి.రాంబాబు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాలు..

కలిదిండి మండలం తాడినాడలో రూ.1.09 కోట్ల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, కైకలూరు మండలం దొడ్డిపట్ల గ్రామంలో రూ.70 లక్షల నిధులతో నిర్మించిన రోడ్లు, డ్రెయిన్లు, మైక్రో ఫిల్టర్ పనులను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : మండలంలోని వైవాకలో జగనన్న సురక్ష గ్రామసభ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభలో 500కు పైగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ నున్న పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకట రమణ, ఎంపీటీసీ బోయిన నాగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, గంటా కోటేశ్వరరావు, అగొళ్ళు వెంకటేశ్వరరావు, బందుల ప్రభాకర్, నున్న కనకరాజు, నేతల ప్రవీణ్, బోయిన రాంబాబు, తహసీల్దార్ కె.శ్రీనివాస్, పలుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్: జగనన్న సురక్ష పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండలంలోని మోటూరు సచివాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్న 750 మందికి పత్రాలను ఎంపీపీ, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, తహసీల్దార్ ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం ఆదర్శనీయమన్నారు. ప్రజలు పథకాలను గుర్తించుకుని మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. సర్పంచ్ కొరగంటి పద్మ, ఉపసర్పంచ్ తాతాజీ, సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఎంపీడీవో వెంకటరమణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్‌కుమార్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), కొరగంటి పండు, పంచాయతీ కార్యదర్శి జనార్ధనరావు, ఆర్ఐ నాగబాబు, ఉద్యోగులు, వలంటీర్లు, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సురక్ష

పామర్రు: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమమని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక పామర్రు–4 సచివాలయం పరిధిలోని విష్ణాలయం కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హత ఉండి తగు విధమైన పత్రాలు లేని వారిని గుర్తించి వారికి సత్వరమే ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న సురక్షకార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. ఈ సురక్షపథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. అర్హులైన 1220 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. పామర్రు గ్రామ సర్పంచ్ కేతావతు కస్తూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పల్లికొండ రత్నకుమారి, గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల ఆర్‌బీకే చైర్మన్ ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, వీరాంజనేస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ కుందేటి రాణి, వార్డు మెంబర్లు ఆరేపల్లి శ్రీహరి, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై రామకృష్ణ, ఎంఈవో–2 పద్మ వాణి, గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం, సచివాలయం–4 సిబ్బంది ప్రసాద్, షేక్ సమీర్‌హుస్సేన్, రచన, లక్ష్మణ్, శ్రీలత, వలెంటీర్లు గోపి, కోటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం కొనసాగింది. స్థానిక కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో 31, 32 వార్డులు దనియాలపేట, రైలుపేట సచివాలయాలకు చెందిన లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ 429 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరాలనేదే లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడానికి అడ్డంకిగా ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించడానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహరావు, వి.మురళి, వార్డు కన్వీనర్ నాంచారయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- జువ్వనపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం



లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

జువ్వనపూడి(పెదపారుపూడి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని జువ్వనపూడి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. అంతర్గత రోడ్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లిగా స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులు అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వాడి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమయిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, వలంటీర్ల ద్వారా అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి పథకాలు అదిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్లు గోళ్ళ వెంకటేశ్వరరావు, చేబ్రోలు సుజాత, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, సర్పంచ్‌లు నీలపాల పేరేసు, గోళ్ళ సోమేశ్వరరావు, నగుళ్ళ శ్రీనివాసరావు, అప్పికట్ల ఆశాజ్యోతి, పాతూరి రమేష్, నాగదేశి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు పేటేటి ఆదియ్య, మసిముక్కు రామారావు, శాయల నాగరాజు, పల్లా అరవింద్, ఆల రమేష్, జాపల్లి వెంకట్రావు, కొడవళ్ల మురళీ, పడాలి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలనకు సహకరించండి



గుడివాడలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీఓ, కమిషనర్

గుడివాడ టౌన్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆర్డీఓ పి.పద్మావతి కోరారు. శనివారం ఆమె మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణతో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో బూత్ లెవల్ ఆఫీసర్స్ నిర్వహిస్తున్న ఓట్ల పరిశీలన కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అగస్టు 21 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఓటరు తనకు కావలసిన మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నందున బీఎల్ఓలకు సహకరించాల్సిందిగా ఆమె కోరారు.

పక్కాగా ఓటర్ల జాబితా పరిశీలన

పామర్రు: పాదర్శక మైన ఓటర్లజాబితా తయారీకి బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఎంతో కీలకమని పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి అన్నారు. గ్రామంలో ఇంటింటి సర్వేలను ఆయన శనివారం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 57 మంది బీఎల్‌వోలు 25 గ్రామాల్లో సర్వేలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ రాము, బీఎల్‌వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు : ఓటర్ల జాబితాలో వలంటీర్లు మార్పులు చేస్తున్నారనే రాజకీయ పార్టీల ఆరోపణలు అవాస్తమని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి, కైకలూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి తుతిక శ్రీనివాస్ విశ్వనాథ్ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి ప్రత్యేక పరిశీలనలో భాగంగా కైకలూరు పంచాయతీ మూడు వార్డులలో ఓటర్ల జాబితాను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్ల జాబితాపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఏలూరు జిల్లా అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎక్కడ వలంటీర్ల పాత్ర లేదని తేలిందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 234 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్వోస్) విధులు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కైకలూరు ఎలక్షన్ డీటీ ఇబ్రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు పంచాయతీ సందర్శన

జిల్లా పంచాయతీ అధికారి విశ్వనాథ్ కైకలూరు పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి మర్యాదపూర్వకంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రవిశంకర్, సెక్రటరీలు కిరణ్, కుమారస్వామి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

కాజ(మొవ్వ): టీడీపీ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా గడప గడపకు మన ప్రభుత్వం ఓ భూటకమని ప్రతికా ప్రకటనలు ఇవ్వటం హేయమైన చర్య అని.. గ్రామంలో ఆర్ అండ్ బీ రోడ్ల గుంతల వద్ద నిలబడి ఫోటోలకు ఫోజులిచ్చి అభివృద్ధికి దూరంగా కాజ గ్రామం అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను గ్రామ పాలక మండలి సభ్యులు, నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శనివారం మొవ్వ మండలం కాజ గ్రామంలో సర్పంచి కొడాలి భవాని అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. జులై 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కాజ గ్రామంలో నిర్వహించిన నేపథ్యంలో వాడవాడలా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు ఘన స్వాగతం పలికి ప్రజలు చూపించిన ఆదరణను ఓర్వలేక ఇటు వంటి ఆరోపణలు చేశారన్నారు. గత టీడీపీ పాలనలో గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, నేటి వైఎస్సార్ సీపీ పాలనలో అభివృద్ధి జరుగుతోందన్నారు. కేవలం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధికి కోటి రూపాయిలు మంజూరు చేయటమే కాకుండా ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించి గుంతలు పూడ్చటానికి అంచనాలు తయారు చేయించారన్నారు. ఈ పనులు మొదలు పెడతారని తెలిసే.. నాటకాల కుమార్ రాజ అక్కడ ప్రత్యక్షమై తనదైన శైలిలో తానేదో రావటం వలనే అభివృద్ధి జరుగుతుందంటూ హడావిడి చేశారన్నారు. ఇకపై ఇటు వంటి భూటకపు మాటలు, హడావిడి నటనలు మానుకోవాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు పేకేటి వెంకట లక్ష్మి (కాజ–1), యల్లమిల్లి కుటుంబరావు (కాజ–2), ఉప సర్పంచ్ మంద శ్రీనివాస రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు జోగి రామ చంద్రరావు, నాయకులు కొడాలి నాగరాజు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో దాడులను అరికట్టాలి

పామర్రు: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానుష దాడులను అరికట్టాలని ఆడవారిపై జరుగుతున్న దారుణమైన అత్యాచారాలకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఒ.గంగాధర ప్రసాద్, వేము పెదబాబు, సీఐటీయూ మండల అధ్యక్షులు ఐ.రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ప్రసాద్, జె.మేరమ్మ, చాట్ల నాంచారమ్మ, కె.వాణి పాల్గొన్నారు.

- **ఎమ్మెల్సీ పరామర్శ**

మండవల్లి : మండలంలోని కానుకొల్లు గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడ్డ బందుల సామియేలును అతని నివాసం వద్ద ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ శనివారం పరామర్శించారు. సర్పంచ్ నాగదాసి థామస్, పాల్గొన్నారు.

- **భోజనం ప్లేట్ల పంపిణీ**

మండవల్లి : స్థానిక మండల ప్రాథమిక పాఠశాల–2 వద్ద విద్యార్థులకు శనివారం భోజనం ప్లేట్లు అందజేశారు. అయ్యవారిరుద్రవం గ్రామానికి చెందిన గుడిపాటి సీతారామయ్య, జానకి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందజేసిన ప్లేట్లను ఉప సర్పంచ్ ఇంటి నాగరాజు పాల్గొన్నారు.